Registered No. HSE/49 [Price : ₹. 2-70 Paise.

As Passed by the A.P. Legislative Assembly

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 5] HYDERABAD, TUESDAY, JUNE 11, 2013.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 11th June, 2013.

### L.A. BILL No.5 OF 2013.

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH MEDICAL PRACTITIONERS REGISTRATION ACT, 1968

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty Fourth year of the Republic of India, as follows:-

1. (1) This Act may be called the Andhra Pradesh Medical Practitioners Registration (Amendment) Act, 2013. **Short title and commencement.**

(2) It shall come into force on such date as the Government may, by notification, appoint.

Amendment of section 2, Act 23 of 1968.

2. In the Andhra Pradesh Medical Practitioners Registration Act, 1968 (hereinafter referred to as the principal Act), in section 2,-

(1) after clause (c), the following clause shall be inserted, namely,--

"(cc) "CME" means a continued medical education programme or recognized medical conference or seminar or workshop as may be approved or conducted by the Council in the State headquarters or regional headquarters or district headquarters or teaching hospitals or medical colleges or any institution run by the Andhra Pradesh Vaidya Vidhana Parishad.";

(2) after clause (d), the following clause shall be inserted, namely,--

"(dd) "Junior Resident" means a candidate after completion of rotating internship and posted for rural medical service in any 'Public Health Centre or community health centre' either independently or under the supervision of a Senior Medical Officer in rural area or tribal area;";

(3) after clause (g), the following clauses shall be added, namely,--

"(gg) "Public Health Centre" means a primary health centre, community health centre or any such other Government institution in which the methods of treatment approved by the Council within the meaning of clause (f) of section 2 of Indian Medical council Act, 1956 are carried on and such institution situated in rural area or tribal area, but excluding an institution situated in any municipal or other urban area;";



(4) after clause (i), the following caluses shall be added, namely,--

"(ii) "Rural Medical Service" means service rendered in any 'public health centre' or 'community health centre' either independently or under the supervision of a Senior Medical Officer in rural area or tribal area;";

Amendment of section 3.

3. In section 3, in sub-section (2) of the principal Act,-

(i) in clause (b), for the words "seven members", the words "thirteen members" shall be substituted;

(ii) in clause (c), for the words "four members", the words "six members" shall be substituted;

(iii) for clause (d), the following clause shall be substituted, namely:-

"(d) The Director of Medical Education, the Director of Health and Family Welfare, the Commissioner, Andhra Pradesh Vaidya Vidhana Parishad and Vice-Chancellor, Dr. NTR University of Health Sciences, A.P., and any other officer to be nominated by the Government, ex-officio.".

Amendment of section 15.

4. In section 15, in sub-section (1), after the proviso, the following shall be added, namely:-

"Provided further that an applicant for Registration, from such date as may be notified by the Government in

this behalf, shall produce proper evidence to the effect that he or she has completed one year of Rural Medical service in the manner prescribed thereof.

**Explanation - 1:-** For the purpose of sub-section (1) of this section, an applicant for registration means, a person who holds recognized medical qualification and underwent such practical training in any approved institution in the State.

**Explanation - 2:-** The condition laid down in second proviso to sub-section (1) of this section shall also apply to the persons who have not undergone Rural Medical Service outside the State of Andhra Pradesh."

**Insertion of sections 15A, 15AA, 15B, 15C and 15D.**

5. After section 15, the following new sections shall be inserted, namely:-

**Central Act 102 of 1956.**

"15A. (1) A citizen of India possessing a medical qualification granted by a medical institution outside India included in Part-II of the Third Schedule to Indian Medical council Act, 1956, who is required to undergo practical training in an approved institution shall be entitled to be registered provisionally in the Andhra Pradesh Medical Register and shall be entitled to practice medicine in any approved institution for the purpose of such training and not for other purpose.

**Central Act 102 of 1956.**

(2) Every person who holds any of the Medical Qualifications included in the FIRST Schedule to the Indian Medical Council Act, 1956 may apply to the Registrar giving correct description of his qualification with the date on which the same was granted and present his pass certificate along with such fee as may be prescribed by the Council in this



behalf, shall be entitled for the grant of Provisional Medical registration, for the purpose of enabling him to be engaged in employment in a resident medical capacity in any approved institution or in the Medical Service of the Armed Forces of the Union.

(3) The names of all persons provisionally registered under sub-section (1) or sub-section (2) in the Andhra Pradesh Medical Register shall be entered therein separately from the names of other persons registered therein.

(4) A person registered provisionally as aforesaid who has completed practical training referred to in sub-section (1) or who has been engaged for the prescribed period in employment in a resident medical capacity in any approved institution or in the Medical Service of the Armed Forces of the Union, as the case may be, subject to the conditions laid down in Second Proviso to sub-section (1) of section 15 shalll be entitled for registration in the Andhra Pradesh Medical Register under section 15.

(5) The Registrar shall, if satisfied that the applicant is entitled to be registered provisionally under sub-section (1) or sub-section (2) enter his name in the Register and also issue a certificate in the form prescribed in this behalf.

(6) The Provisional Registration granted under sub-section (1) or sub-section (2) shall be valid for a period of one year from the date of its issuance.

Provided that any person who is unable to complete the practical training within the validity period of such

provisional registration may get the same revalidated for the required period, but not exceeding for a period of one year.

Central Act 102 of 1956.

15AA. (1) Every person who has passed MBBS and completed practical training otherwise called internship of one year and posted for rural medical service, on production of proper evidence to that effect, may apply to the Registrar giving a correct description of his qualification with date on which the same was granted and with the date on which he or she has completed practical training as prescribed under sub-section (3) of section 13 of Indian Medical Council Act, 1956 or who has been engaged in employment in a resident medical capacity in any approved institution for the specified period and present his degree or provisional degree and a certificate of completion of practical training along with such fee as may be prescribed in this behalf shall be entitled for Renewal of Provisional Registration granted under sub-section (1) or sub-section (2) of section 15-A above. The Registrar shall, if satisfied that the applicant is entitled to be registered, enter his name in the register maintained for this purpose.

(2) A person who renewed his provisional registration as aforesaid and who has completed rural medical service for a period as may be prescribed by the Government in this behalf shall be entitled for registration in the Andhra Pradesh Medical register maintained under section 15.

15B. If any person whose name is entered in the Andhra Pradesh Medical Register obtains any title, or P.G. Diploma or Degree or a Higher Speciality, which is a recognized medical qualification, he or shall, on application



made in this behalf in the prescribed manner, shall be entitled to have an entry stating such other qualification made against his or her name in the Medical Register either in substitution for or in addition to any entry previously made by paying fee prescribed by the Council.

Provided that an applicant for registration of additional qualification, from such date as may be notified by the Government in this behalf, shall produce proper evidence to the effect that he or she rendered one year service as senior resident in Public Sector Hospitals established and run by the Government viz., Community Health Centres, Area Hospitals, District Hospitals, Teaching and Super Speciality Hospitals and Government Medical Colleges as the case may be in the State.

15C. (1) Subject to provisions contained in section 15(1) above, every medical practitioner shall once in every five years renew his or her registration by paying prescribed fee to the Council.

(2) For renewal of registration such applicant shall produce evidence to the effect that he or she participated or attended a minimum of such hours, as may be prescribed in this behalf, over a period preceding five years in any recognized Medical Conference or Seminar or Workshop or Continued Medical Education Programme approved in this behalf.

(3) The Medical Practitioner who fails to renew his or her registration under sub-section (1) and in the manner prescribed under sub-section (2), shall cease to be a registered practitioner within the meaning of section 2 (i) of the Act and the Registrar shall remove the name of such practitioner from the 'Register' maintained under section 15:

Provided that the Registrar may grant fresh registration in such cases on payment of fee as prescribed in this behalf and on an application prescribed thereto.

15D. (1) Any Medical Practitioner from other Country in the world or from other State in India who visits Andhra Pradesh for the purpose of demonstration of skill or conducting surgeries or procedures or workshop for the purposes of teaching, research or charitable work who has not registered his or her name in Medical Council of India shall apply to the Registrar for the purpose of Temporary Permission for undertaking the aforesaid professional activities:

Provided that medical practice by such persons shall be,

(a) permitted only if they are enrolled as medical practitioners in accordance with the law regulating the registration of medical practitioners for the time being in force in that Country or in that State.

(b) limited to the institution to which they are attached for the time being for the purposes of teaching, research or charitable work.

(c) limited to the period specified in this behalf by the Council by general or special order.

(2) Any institution or administrator or head of the unit of the concerned specialty shall give correct description of qualifications of foreign visiting doctors with dates on which they were granted and present such degree or diploma or license along with such fee prescribed by the Council.



(3) The Registrar shall, if satisfied that the applicant is entitled to be permitted temporarily for medical practice subject to the provisions of sub-section (1) above, enter his or her name in the register maintained in this behalf and also issue a certificate to that effect, on payment of fee prescribed by the Council from time to time."

**Amendment of section 20.**

6. In section 20, after clause (iii), the following new clauses shall be inserted, namely:–

"(iv) The Government shall permit the Council to constitute two or three member committees for the purpose of visiting or inspecting any hospital or nursing home or institutions or places where alleged unethical practices are being taken place and where un-qualified persons or quacks or doctors who do not belong to modern system or scientific medicine practising Modern medicine and prescribing drugs of modern medicine. Such committees shall be formed by Chairman of the Council with the members of all categories except ex-officio members of the Council;

(v) The Government shall also permit the Council to constitute such committees as specified in clause (iv) above to visit or inspect institutions or hospitals or places or nursing homes where the names of the doctors are removed from the register for their unethical acts but alleged to be continuing to practice without surrendering the certificate or registration without sufficient cause within the prescribed time.".

## STATEMENT OF OBJECTS AND REASONS

The current medical education is significantly urban oriented and based towards a heavily diagnostic approach as compared to a clinical approach. On the other hand the people in the rural areas, due to lack of awareness about the diseases and their prevention lesser access to the medical facilities, lack of adequate number of doctors, are facing many a problem. It is a social responsibility on the part of the medical profession to provide the required medical facilities to the people in rural areas. The clinical experience and exposure to a number of patients increase the efficiency of the doctors. It is considered quite imperative to introduce the Compulsory Rural Service to UG/PG Medical and Dental Students, as is being implemented in certain States like Kerala, Tamil Nadu, Gujarat and Chattisgarh as per the Government of India and Medical Council of India Regulations. Accordingly, orders were issued in G.O.Ms. No. 165, Health, Medical & Family Welfare (E1) Department dated: 20-7-2010.

The Joint Parliamentary Committee on Subordinate Legislation in its 13th Report recommended ***inter alia*** for compulsory renewal of the registration by the doctors after every five years, besides considering the need for updating Indian / State Medical Registers by the practicing doctors.

In flying Hospital Case, the Hon'ble High Court made it clear that registration with A.P. Medical Council is mandatory for foreign visiting doctors.

It has also been considered necessary to regulate the practice of medicine by doctors from outside the State, besides the foreign visiting doctors.

Taking into consideration the above aspects and the proposals received from the APMC and on examination, it has been decided to provide for provisional medical registration for the purpose of internship, its renewal for the purpose of working as Junior Residents, registration of additional qualifications, renewal of registation, temporary registration for medical practitioners from the other States and the foreign visiting doctors for a particular purpose and time and other matters connected therewith, by making suitable amendments to the Andhra Pradesh Medical Practitioners Registration Act, 1968.

This Bill seeks to give effect to the above decision.

**KONDRU MURALI MOHAN,**
Minister for Medical Education.



## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1(2), 4,5, 6 of the Bill authorises the Government to issue notifications or make rules in respect of matters specified therein and generally to carry out of the purposes of the Act. All Rules so made or notifications issued which are intended to cover matters mostly of procedural in nature are to be laid on the Table of both the Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding legislation are thus of a normal type and mainly intended to cover matters of procedure.

**KONDRU MURALI MOHAN,**
Minister for Medical Education.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND THE CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Medical Practitioners Registration (Amendment) Bill, 2013, after it is passed by both the Houses of the Legislature of the State may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**KONDRU MURALI MOHAN,**
Minister for Medical Education.

**S. RAJA SADARAM,**
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2013 జూన్, 11వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2013 లోని 5వ శాసనసభ బిల్లు

ఆంధ్రప్రదేశ్ వైద్య వృత్తిదారుల రిజిస్ట్రీకరణ చట్టము, **1968**ని ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు అరవై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ వైద్య వృత్తిదారుల రిజిస్ట్రీకరణ (సవరణ) చట్టము, 2013 అని పేర్కొనవచ్చును. సంక్షిప్త నామము, ప్రారంభము.

(2) ఇది ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ వైద్య వృత్తిదారుల రిజిస్ట్రీకరణ చట్టము, 1968లోని 2వ పరిచ్ఛేదములో, 2వ పరిచ్ఛేదమునకు సవరణ. 1968లోని 23వ చట్టము.

(1) ఖండము (సి) తరువాత, ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా,-

"(సిసి) "సీఎమ్ఈ" అనగా రాష్ట్ర ప్రధాన కార్యస్థానము లేక ప్రాంతీయ ప్రధాన కార్యస్థానము లేక జిల్లా ప్రధాన కార్యస్థానము లేక బోధన ఆసుపత్రులు లేక వైద్య కళాశాలలు లేదా ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తుచే నిర్వహించబడు ఏదేని సంస్థలో పరిషత్తుచే ఆమోదించబడి లేదా నిర్వహించబడి కొనసాగించబడిన వైద్య విద్య కార్యక్రమము లేదా గుర్తించబడిన వైద్య సమావేశము లేదా సెమినారు లేదా వర్క్‌షాపు అని అర్థము;";

(2) ఖండము (డి) తరువాత ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా,-

"(డిడి) "జూనియరు రెసిడెంటు" అనగా వంతుల వారీ పద్ధతిలో ఇంటర్న్ షిప్పు పూర్తి అయిన తరువాత గ్రామీణ ప్రాంతములో లేదా గిరిజన ప్రాంతములో స్వతంత్రంగా గాని లేదా సీనియరు వైద్య అధికారి పర్యవేక్షణ క్రిందగాని ఏదేని 'ప్రజారోగ్య కేంద్రము' లేక 'సామాజిక ఆరోగ్య కేంద్రము'లో గ్రామీణ వైద్య సేవ నిమిత్తము నియోగించబడిన అభ్యర్థి అని అర్థము;";

(3) ఖండము (జి) తరువాత ఈ క్రింది ఖండమును చేర్చవలెను, అదేదనగా,-

"(జిజి) "ప్రజారోగ్య కేంద్రము" అనగా భారత వైద్య పరిషత్తు చట్టము, 1956 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (ఎఫ్) యొక్క అర్థములోపల పరిషత్తుచే ఆమోదించబడిన వైద్య చికిత్సా పద్ధతులు నిర్వహించబడే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము, సామాజిక ఆరోగ్య కేంద్రము లేదా ఏదేని అట్టి ఇతర ప్రభుత్వ సంస్థ అని అర్థము మరియు అట్టి సంస్థ గ్రామీణ ప్రాంతము లేక గిరిజన ప్రాంతములో నెలకొల్పబడి ఉండవలెను,



అయితే, ఏదేని పురపాలక లేక ఇతర పట్టణ ప్రాంతములో నెలకొల్పబడిన సంస్థను మినహాయించవలెను;";

(4) ఖండము (i) తరువాత ఈ క్రింది ఖండమును చేర్చవలెను, అదేదనగా,-

"(ii) "గ్రామీణ వైద్యసేవ" అనగా గ్రామీణ ప్రాంతములో లేక గిరిజన ప్రాంతములో స్వతంత్రంగా గాని లేదా సీనియరు వైద్య అధికారి పర్యవేక్షణ క్రింద గాని ఏదేని 'ప్రజారోగ్య కేంద్రము' లేక 'సామాజిక ఆరోగ్య కేంద్రము'లో చేసిన సేవ అని అర్థము;".

3. ప్రధాన చట్టము యొక్క 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)లో,- 3వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) ఖండము (బి)లో "ఏడుగురు సభ్యులు" అను పదములకు బదులుగా "పదమూడు మంది సభ్యులు" అను పదములను ఉంచవలెను;

(ii) ఖండము (సి)లో "నలుగురు సభ్యులు" అను పదములకు బదులుగా " ఆరుగురు సభ్యులు" అను పదములను ఉంచవలెను;

(iii) ఖండము (డి)కి బదులు ఈ క్రింది ఖండమును ఉంచవలెను, అదేదనగా,-

"(డి) ప్రభుత్వముచే పదవీ రీత్యా నామనిర్దేశము చేయబడు వైద్యవిద్యా డైరెక్టరు, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు యొక్క కమీషనరు మరియు డా. ఎన్.టి.ఆర్. ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలరు, ఆంధ్రప్రదేశ్ మరియు ఎవరేని ఇతర అధికారి.".

15వ పరిచ్ఛేదమునకు సవరణ.

4. 15వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని వినాయింపు తరువాత, ఈ క్రింది దానిని చేర్చవలెను, అదేదనగా:-

"అంతేకాక, రిజిస్ట్రేషను కొరకైన దరఖాస్తుదారు, ప్రభుత్వము ఈ విషయంలో అధిసూచించునట్టి తేదీ నుండి అతను లేక ఆమె, విహితపరచబడిన రీతిలో ఒక సంవత్సరముపాటు గ్రామీణ వైద్య సేవను పూర్తి చేసినట్లుగా సరైన సాక్ష్యమును సమర్పించవలెను.

విశదీకరణ-1 :- ఈ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) ప్రయోజనము నిమిత్తము రిజిస్ట్రేషను కొరకైన దరఖాస్తుదారు అనగా గుర్తించబడిన వైద్య అర్హత కలిగి ఉండి, రాష్ట్రంలోని ఏదేని ఆమోదిత సంస్థలో అట్టి ప్రయోగాత్మక శిక్షణ పొందిన వ్యక్తి అని అర్థము.

విశదీకరణ-2 :- ఈ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)కిగల రెండవ వినాయింపులో నిబంధించబడిన షరతు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము వెలుపల గ్రామీణ వైద్య సేవ చేయనట్టి వ్యక్తులకు కూడా వర్తించును.".

15-ఏ, 15-ఏ ఏ, 15-బీ, 15-సీ మరియు 15-డీ పరిచ్ఛేదములను చొప్పించుట. 1956లోని 102వ కేంద్ర చట్టము.

5. 15వ పరిచ్ఛేదము తరువాత, ఈ క్రింది కొత్త పరిచ్ఛేదములను చొప్పించవలెను, అవేవనగా:-

"15 ఏ. (1) భారత వైద్య పరిషత్తు చట్టము, 1956కుగల మూడవ అనుసూచి యొక్క భాగము-2లో చేర్చబడిన భారతదేశపు వెలుపలి వైద్య సంస్థ మంజూరు చేసిన వైద్య అర్హత కలిగి ఉండి, ఒక ఆమోదిత సంస్థలో ప్రయోగాత్మక శిక్షణను పొందవలసి ఉండునట్టి భారత పౌరుడు ఆంధ్రప్రదేశ్ వైద్య రిజిస్టరులో తాత్కాలికముగా రిజిస్టరు చేసుకొనబడుటకు హక్కు కలిగి ఉండును మరియు అట్టి శిక్షణ కొరకు మాత్రమే ఒక ఆమోదిత సంస్థలో వైద్య వృత్తి ప్రాక్టీసు చేసుకొనుటకు హక్కు కలిగి ఉండును కాని మరి ఏ ఇతర ప్రయోజనము నిమిత్తము వీలుపడదు.



(2) భారత వైద్య చట్టము, 1956కు గల మొదటి అనుసూచిలో చేర్చబడిన ఏవేని వైద్య అర్హతలు కలిగియున్న ప్రతివ్యక్తి, అతని అర్హత ఏ తేదీన మంజూరు చేయబడినదో దాని యొక్క యదార్థ వివరములను తెలియజేయు తన పాసు సర్టిఫికేటుతో సహా పరిషత్తుచే విహితపరచబడునట్టి ఫీజుతో రిజిస్ట్రారుకు దరఖాస్తు చేసుకొనవచ్చును. అట్టి వ్యక్తి ఏదేని ఆమోదిత సంస్థ లేదా యూనియను సాయుధ దళంలోని వైద్య సేవలో రెసిడెంటు వైద్య హోదాలో నియుక్తుడగుటకు వీలు కలిగించే తాత్కాలిక వైద్య రిజిస్ట్రేషను మంజూరు కొరకు హక్కు కలిగి ఉండును.

1956లోని 102వ కేంద్ర చట్టము.

(3) ఆంధ్రప్రదేశ్ వైద్య రిజిస్టరులోని ఉప-పరిచ్ఛేదము (1) లేదా ఉప- పరిచ్ఛేదము (2) క్రింద తాత్కాలికముగా రిజిస్టరైన వ్యక్తులందరి పేర్లను, అందులో రిజిస్టరు చేయబడిన ఇతర వ్యక్తుల పేర్లతో కలుపకుండా, విడిగా నమోదు చేయవలెను.

(4) పైన పేర్కొనబడిన విధముగా తాత్కాలికముగా రిజిస్టరైన వ్యక్తి, ఉప-పరిచ్ఛేదము (1)లో పేర్కొనబడిన ప్రయోగాత్మక శిక్షణను పూర్తి చేసినట్టి లేదా ఏదేని ఆమోదిత సంస్థలో లేక సందర్భానుసారము యూనియను యొక్క సాయుధదళాల వైద్య సేవలో రెసిడెంటు వైద్య హోదాలో విహిత కాలావధిపాటు నియుక్తుడైన యెడల 15వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)నకు గల రెండవ వినాయింపులో నిబంధించబడిన షరతులకు లోబడి, 15వ పరిచ్ఛేదము క్రింద ఆంధ్రప్రదేశ్ వైద్య రిజిస్టరులో రిజిస్ట్రేషను కొరకు హక్కు కలిగి ఉండును.

(5) ఉప-పరిచ్ఛేదము (1) లేక ఉప-పరిచ్ఛేదము (2) క్రింద తాత్కాలికముగా రిజిస్టరు చేయుటకు దరఖాస్తుదారు హక్కు కలిగి ఉన్నాడని రిజిస్ట్రారు సంతృప్తి చెందిన యెడల, అతని పేరును రిజిస్టరులో నమోదు చేయవలెను మరియు ఈ విషయంలో విహితపరచబడునట్టి ప్రరూపములో ఒక సర్టిఫికేటును కూడా జారీ చేయవలెను.

(6) ఉప పరిచ్ఛేదము (1) లేక ఉప-పరిచ్ఛేదము (2) క్రింద మంజూరు చేసిన తాత్కాలిక రిజిస్ట్రేషను, అది జారీ చేయబడిన తేదీ నుండి ఒక సంవత్సర కాలావధికి చెల్లుబాటగును:

అయితే, అట్టి తాత్కాలిక రిజిస్ట్రేషను చెల్లుబాటగు కాలావధిలోపుగా ప్రయోగాత్మక శిక్షణను పూర్తిచేయలేని ఎవరేని వ్యక్తికి అవసరమైన కాలావధికి దానినే తిరిగి చెల్లుబాటు అగునట్లు చేయవచ్చును, అయితే అది ఒక సంవత్సర కాలావధికి మించరాదు.

15 ఏ ఏ. (1) ఎమ్‌బిబిఎస్ పూర్తిచేసి, ఒక సంవత్సర కాలమునకు ఇతర విధముగా ఇంటర్న్ షిప్ అని పిలువబడు ప్రయోగాత్మక శిక్షణను పూర్తిచేసి, గ్రామీణ వైద్య సేవలో నియుక్తుడైన ప్రతి వ్యక్తి ఆ మేరకు సరియైన సాక్ష్యమును సమర్పించిన మీదట అతని అర్హత ఏ తేదీన మంజూరు చేయబడినదో మరియు భారత వైద్య పరిషత్తు చట్టము, 1956 యొక్క
1956లోని 102వ కేంద్ర చట్టము. 13వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద విహితపరచిన విధంగా అతను లేక ఆమె ఏ తేదీన ప్రయోగాత్మక శిక్షణను పూర్తిచేసినారో లేక నిర్ధారిత కాలావధికి ఏదేని ఆమోదిత సంస్థలో రెసిడెంట్ వైద్య హోదా గలిగిన ఉద్యోగములో నిమగ్నమైయున్నారో వాటి యదార్థ వివరములను మరియు అతని డిగ్రీ లేక తాత్కాలిక డిగ్రీ మరియు ప్రయోగాత్మక శిక్షణను పూర్తిచేసిన సర్టిఫికేటును సమర్పించి విహితపరచబడు ఫీజుతోపాటు రిజిస్ట్రారుకు దరఖాస్తు చేయవచ్చును మరియు పైన పేర్కొనిన 15- ఏ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) లేక ఉప-పరిచ్ఛేదము (2) క్రింద మంజూరుచేసిన తాత్కాలిక రిజిస్ట్రేషను యొక్క నవీకరణకు అర్హత కలిగివుండును. దరఖాస్తుదారుడు రిజిస్ట్రేషను చేసుకొనుటకు అర్హుడని రిజిస్ట్రారు సంతృప్తి చెందినచో, ఈ ప్రయోజనము నిమిత్తము రిజిస్టరులో అతని పేరును నమోదు చేయవలెను.



(2) పైన పేర్కొనబడిన విధముగా తాత్కాలికంగా రిజిస్ట్రేషనును నవీకరించుకొనిన మరియు ఈ విషయములో ప్రభుత్వముచే విహితపరచబడు కాలావధికి గ్రామీణ వైద్య సేవను పూర్తిచేసిన వ్యక్తి 15వ పరిచ్ఛేదము క్రింద నిర్వహించబడు ఆంధ్రప్రదేశ్ వైద్య రిజిస్టరులో రిజిస్ట్రేషనుకు హక్కు కలిగివుండును.

15బి. ఆంధ్రప్రదేశ్ వైద్య రిజిస్టరులో పేరు నమోదు చేసుకొనిన ఎవరేని వ్యక్తి, గుర్తింపు పొందిన వైద్య విద్యార్హత అయినట్టి ఏదేని బిరుదు, లేక పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లమా లేక డిగ్రీ లేక ఉన్నత స్పెషాలిటిని పొందిన యెడల, ఈ విషయములో విహితపరచబడిన రీతిలో అతను లేక ఆమె పరిషత్తుచే విహితపరచబడిన ఫీజు చెల్లింపుతో దరఖాస్తు చేసిన మీదట, అంతకుముందు వైద్య రిజిస్టరులో తన పేరుకు ఎదురుగా నమోదు చేసిన ఏదేని అర్హతకు బదులుగా లేక అదనంగా అట్టి ఏదేని ఇతర అర్హతను నమోదు చేసుకొనుటకు హక్కు కలిగి ఉండును:

అయితే, ఈ విషయములో ప్రభుత్వముచే అధిసూచించబడునట్టి తేదీ నుండి దరఖాస్తుదారుడు అదనపు అర్హతలను రిజిస్టరు చేసుకొనుటకు, ప్రభుత్వముచే స్థాపించబడి నడుపబడుచున్న పబ్లికు రంగ ఆసుపత్రులు అనగా సామాజిక వైద్య కేంద్రాలు, ప్రాంతీయ ఆసుపత్రులు జిల్లా ఆసుపత్రులు, బోధనా మరియు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు మరియు సందర్భానుసారముగా రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలలో అతను లేక ఆమె సీనియరు రెసిడెంటుగా ఒక సంవత్సరము సేవ చేసినట్లుగా సరియైన సాక్ష్యమును సమర్పించవలెను.

15సి. (1) పైన పేర్కొనిన 15(1) పరిచ్ఛేదములోనున్న నిబంధనలకు లోబడి, ప్రతి వైద్య వృత్తిదారు పరిషత్తుకు విహితపరచబడిన ఫీజును చెల్లించుట ద్వారా ప్రతి ఐదు సంవత్సరములకు ఒకసారి అతను లేక ఆమె యొక్క రిజిస్ట్రేషనును నవీకరించుకొనవలెను.

(2) రిజిస్ట్రేషను నవీకరణ కొరకు అట్టి దరఖాస్తుదారు, ఈ విషయములో ఆమోదించబడిన ఏదేని గుర్తింపు పొందిన వైద్య సమావేశము లేదా సెమినారు లేదా వర్క్ షాప్ లేదా కొనసాగించబడిన వైద్య విద్యా కార్యక్రమంలో గత ఐదు సంవత్సరాలు కాలావధిలో ఈ విషయములో విహితపరచబడునట్టి కనీస గంటలపాటు అతను లేక ఆమె పాల్గొనినట్లు లేక హాజరయినట్లుగా సాక్ష్యమును సమర్పించవలెను.

(3) విహితపరచబడిన రీతిలో ఉప-పరిచ్ఛేదము (1) క్రింద మరియు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద అతను లేక ఆమె యొక్క రిజిస్ట్రేషనును నవీకరించుకొనుటలో విఫలుడైన వైద్య వృత్తిదారుడు చట్టము యొక్క 2(i)వ పరిచ్ఛేదపు అర్థ పరిధిలో రిజిస్టర్డ్ వృత్తిదారుడుగా ఉండుట నుండి విరమించవలెను మరియు 15వ పరిచ్ఛేదము క్రింద నిర్వహించబడు 'రిజిస్టరు' నుండి అట్టి వృత్తిదారుని పేరును రిజిస్ట్రారు తొలగించవలెను:

అయితే, అటువంటి సందర్భాలలో రిజిస్ట్రారు, విహితపరచబడిన దరఖాస్తు మరియు దానికై విహితపరచబడిన ఫీజు చెల్లింపుపై, క్రొత్త రిజిస్ట్రేషనును మంజూరు చేయవచ్చును.

15డీ. (1) బోధన, పరిశోధన లేక ధార్మిక పనుల ప్రయోజనములకై ప్రావీణ్యముల ప్రదర్శన లేక సర్జరీలు లేక ప్రక్రియలు లేక వర్క్‌షాప్‌ల నిర్వహణా ప్రయోజనము కొరకు ప్రపంచములోని ఏదేని ఇతర దేశము నుండి లేదా భారత దేశములోని ఏదేని ఇతర రాష్ట్రము నుండి ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించు ఎవరేని వైద్య వృత్తిదారుడు అతను లేక ఆమె పేరును భారత వైద్య పరిషత్తులో రిజిస్టరు చేసుకొనని యెడల పైన పేర్కొనిన వృత్తిపరమైన కార్యకలాపాలను చేపట్టుటకై తాత్కాలిక అనుమతి నిమిత్తం రిజిస్ట్రారుకు దరఖాస్తు చేయవలెను:



అయితే, అట్టి వ్యక్తులచే వైద్య వృత్తి ప్రాక్టీసును,

(ఎ) ఆ దేశము లేక ఆ రాష్ట్రములోను తత్సమయమున అమలునందున్న వైద్య వృత్తిదారుల రిజిస్ట్రేషనును క్రమబద్ధీకరించు శాసనమునను సరించి వైద్య వృత్తిదారులుగా వారు నమోదు చేసుకొని వున్నచో మాత్రమే అనుమతించవలెను;

(బి) బోధన, పరిశోధన లేక ధార్మిక పనుల ప్రయోజనములకొరకు ఆ సమయంలో వారు పనిచేస్తున్న సంస్థకు మాత్రమే పరిమితం చేయవలెను.

(సి) సాధారణ లేక ప్రత్యేక ఉత్తర్వు ద్వారా ఈ విషయములో పరిషత్తుచే నిర్దిష్టపరచబడిన కాలావధికి పరిమితం చేయవలెను.

(2) సంబంధిత స్పెషాలిటీ యొక్క ఏదేని సంస్థ లేక నిర్వహణాకర్త లేక విభాగాధిపతి, సందర్శించు విదేశీ డాక్టర్ల యొక్క అర్హతలు, అవి ఏ తేదీలలో మంజూరు చేయబడినవో వాటి యదార్థ వివరాలను తెలియపరచవలెను మరియు అట్టి డిగ్రీ లేక డిప్లొమా లేక లైసెన్సును పరిషత్తుచే విహితపరచబడినట్టి ఫీజుతోసహా సమర్పించవలెను.

(3) పైన పేర్కొన్న ఉప-పరిచ్ఛేదము (1) క్రింది నిబంధనలకు లోబడి దరఖాస్తుదారుడు వైద్యప్రాక్టీసును తాత్కాలికముగా అనుమతించబడుటకు హక్కు కలిగి యున్నాడని రిజిస్ట్రారు సంతృప్తి చెందినచో, పరిషత్తుచే ఆయాసమయములందు విహితపరచబడు ఫీజు చెల్లించిన మీదట, ఈ విషయములో నిర్వహించబడు రిజిస్టరులో అతను లేక ఆమె పేరును నమోదు చేయవలెను మరియు ఆ మేరకు సర్టిఫికేటును కూడా జారీ చేయవలెను.".

6. 20వ పరిచ్ఛేదములో, ఖండము (iii) తరువాత, ఈ క్రింది క్రొత్త ఖండములను చొప్పించవలెను, అవేవనగా:- 20వ పరిచ్ఛేదమునకు సవరణ.

(iv) ప్రభుత్వము, ఆరోపిత అనైతిక పనులు జరుగుతున్న ఏదేని ఆసుపత్రిని లేక నర్సింగ్ హోంను లేక సంస్థను లేక స్థలములను మరియు అనర్హులైన వ్యక్తులు లేక బూటకపు వైద్యులు లేక ఆధునిక పద్ధతి లేక శాస్త్రీయ వైద్య పద్ధతికి చెందని డాక్టర్లు ఆధునికమైన మందులను మరియు ఆధునిక మందులలోని మత్తు మందులను సూచించు వారిని సందర్శించు లేక తనిఖీ చేయు ప్రయోజనము కొరకు ఇద్దరు లేక ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీలను ఏర్పాటుచేయుటకు పరిషత్తును అనుమతించవలెను. అట్టి కమిటీలు, పరిషత్తు యొక్క పదవి రీత్యా సభ్యులతో తప్ప, మిగిలిన అన్ని వర్గాల సభ్యులతో పరిషత్తు యొక్క ఛైర్మనుచే రూపొందించబడవలెను.

(v) ప్రభుత్వము, అనైతిక చర్యలకు పాల్పడిన డాక్టర్ల పేర్లను రిజిష్టరు నుండి తొలగించిన యెడల, విహితపరచబడిన సమయములోపల తగిన కారణము లేకుండా సర్టిఫికేటు లేక రిజిష్ట్రేషనును అప్పగించకుండా ప్రాక్టీసును కొనసాగించుచున్నాడని అరోపించిన యెడల సంస్థలను లేక ఆసుపత్రులను లేక స్థలములను లేక నర్సింగ్‌హోంలను సందర్శించుటకు లేక తనిఖీ చేయుటకు పై ఖండము (iv)లో నిర్దిష్టపరచబడినట్టి కమిటీలను ఏర్పాటు చేయుటకు కూడ పరిషత్తుకు అనుమతినీయవలెను.".



## ఉద్దేశాలు – కారణాలు

ప్రస్తుత వైద్య విద్య ప్రధానంగా పట్టణ ప్రాంతానికి సంబంధించినదిగా ఉండి, చికిత్సాపరంగా కాకుండా రోగ నిర్ణయపరంగానే బాగా భారంగా తయారైంది. మరోవైపు గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు రోగాలు మరియు వాటి నివారణ పట్ల సరైన అవగాహన లేకపోవడం వలన, వైద్య సౌకర్యాలు తక్కువగా అందుబాటులో ఉండటం, తగిన సంఖ్యలో వైద్యుల కొరత ఉండటం వలన ఎన్నో సమస్యలను ఎదుర్కొనవలసి వస్తున్నది. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు కావలసిన వైద్య సౌకర్యాలు సమకూర్చడం వైద్య వృత్తిలోనున్న వారి సామాజిక బాధ్యత. చికిత్సా అనుభవాలు, రోగుల సంఖ్య మరింత పెరుగుతున్నందున వైద్యుల సామర్థ్యంపై ఎక్కువ అవశ్యకత పెరుగుతున్నది. భారత ప్రభుత్వ మరియు భారత వైద్యవిద్య పరిషత్తు వినియమములను అనుసరించి కేరళ, తమిళనాడు, గుజరాత్ మరియు ఛత్తీస్ ఘడ్ వంటి కొన్ని రాష్ట్రాలలో, అమలు చేయబడుతున్న విధంగా యూజీ/పీజీ వైద్య మరియు దంతవైద్య విద్యార్థులకు నిర్బంధ గ్రామీణ సేవ విధానాన్ని ప్రవేశపెట్టడం తప్పనిసరి అని భావించడం జరిగింది. తదనుసారంగా 20-7-2010వ తేదీగల ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమం ( ఇI) శాఖ జి.ఓ.ఎం.ఎస్. నెం. 165లో ఉత్తర్వులు జారీచేయడం జరిగింది.

వైద్యవృత్తి చేయుచున్న వైద్యులు, భారతీయ/రాష్ట్ర వైద్య రిజిస్టర్లను ఎప్పటికపుడు సరిచేయవలసిన అవసరంతోపాటు, ప్రతి ఐదు సంవత్సరాల తరువాత వైద్యులు తప్పనిసరిగా రిజిస్ట్రేషనును నవీకరించుకొనవలెనని ఇతర విషయాలతోపాటు ప్రదత్త శాసన నిర్మాణానికి సంబంధించిన జాయింటు పార్లమెంటరీ కమిటీ తన 13వ నివేదికలో సిఫారసు చేసింది.

సందర్శించు విదేశీ డాక్టర్లకు ఆంధ్రప్రదేశ్ వైద్య విద్య పరిషత్తులో రిజిస్ట్రేషను చేసుకోవడం తప్పనిసరి అని గౌరవనీయ ఉన్నత న్యాయస్థానం ఫ్లైయింగ్ హాస్పిటల్ కేసు విషయంలో స్పష్టం చేసింది.

సందర్శించు విదేశీ డాక్టర్లతో పాటు రాష్ట్రం వెలుపల నుండి వచ్చి విద్య వృత్తిని చేసే డాక్టర్ల వైద్య ప్రాక్టీసును క్రమబద్ధం చేసుకోవలసిన అవసరం కూడా ఎంతో ఉన్నట్లు భావించడం జరిగింది.

పై అంశాలు మరియు ఆంధ్రప్రదేశ్ వైద్య విద్య పరిషత్తు నుండి అందిన ప్రతిపాదనలను పరిగణనలోనికి తీసుకుంటూ, పరిశీలన జరిపిన తరువాత, ఆంధ్రప్రదేశ్ వైద్య వృత్తిదారుల రిజిస్ట్రీకరణ చట్టం, 1968కి తగిన సవరణలు చేయడం ద్వారా, ఇంటర్న్‌షిప్పు ప్రయోజనం కొరకు తాత్కాలిక రిజిస్ట్రేషనును, జూనియరు రెసిడెంట్లుగా పనిచేసేందుకు దానిని నవీకరించుటకు, అదనపు అర్హతలను రిజిస్టరు చేయుటకు, రిజిస్ట్రేషనును నవీకరించుటకు, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వైద్య వృత్తిదారులకు మరియు ఒక ప్రత్యేక ప్రయోజనం నిమిత్తం, అట్టి కాలావధి కొరకు సందర్శించే విదేశీ డాక్టర్లకు తాత్కాలిక రిజిస్ట్రేషను మరియు దానికి సంబంధించిన ఇతర విషయములను నిబంధించడానికి వీలు కల్పించాలని నిర్ణయించడం జరిగింది.

ఈ బిల్లు పై నిర్ణయాన్ని అమలు పరచుటకు ఉద్దేశించినది.

**కొండ్రు మురళీమోహన్,**

వైద్య విద్య శాఖ మంత్రి.



## ప్రదత్త శాసన నిర్మాణమును గురించి వివరణ.

బిల్లులోని ఖండములు 1(2), 4, 5 మరియు 6 వీటిలో నిర్దిష్టపరిచిన విషయాలకు సంబంధించి అధిసూచనలు జారీచేయడానికి లేదా నియమాలు చేయడానికి మరియు సాధారణంగా ఈ చట్టపు ప్రయోజనాలను నెరవేర్చడానికి ప్రభుత్వమునకు ప్రాధికారమిస్తున్నాయి. అట్లు చేయబడిన నియమములు లేదా జారీచేయడిన అధిసూచనలన్నీ చాలా వరకు ప్రక్రియాపరమైన స్వభావము కలవి. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షంలో ఉంచవలెను. అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోనై ఉండును.

కనుక ప్రదత్తశాసన నిర్మాణానికి సంబంధించిన బిల్లులోని పై నిబంధనలను సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయాల కొరకు ఉద్దేశించబడినవి.

**కొండ్రు మురళీమోహన్,**

వైద్య విద్య శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ వైద్య వృత్తిదారుల రిజిస్ట్రీకరణ (సవరణ) బిల్లు, 2013ను రాష్ట్ర శాసనమండలి యొక్క ఉభయ సదనములు ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**కొండ్రు మురళీమోహన్,**
వైద్య విద్య శాఖ మంత్రి.

**ఎస్. రాజ సదారామ్,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి.

Printed and Published by the Commissioner of Printing at Legislative Assembly Press,Hyderabad.
2013